నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 4 సంచిక: 309 | బుధవారం,01 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






ఓరుగల్లు వేదికగా ప్రయోగాత్మక నిర్మాణాలు

టెక్స్‌టైల్ పార్క్ బాధితులకు సొంతిళ్లు

భూములు కోల్పోయిన వారికి ప్రత్యేక కాలనీ

ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని ప్రభుత్వం హామీ

మెగా టెక్స్‌టైల్ ప్రారంభ సమయానికి బాధితులకు న్యాయం

863 ఇండ్లతో రాజీవ్‌గాంధీ టౌన్‌షిప్ నిర్మాణం

₹10.10 కోట్లతో మౌలిక వసతుల కల్పన

అధికారులకు ఆదేశాలు జారీచేసిన సీఎం రేవంత్

# ఇందిరమ్మ.. రెడీమేడ్!

## భూకంపాలను తట్టుకునే టెక్నాలజీ

తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తోంది. ఈ క్రమంలో తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెడీమేడ్ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈ ఇళ్లు ఎవరికి ఇవ్వనున్నారనేదానిపై ఆసక్తి నెలకొంది. కాగా, వరంగల్‌లో ఏర్పాటు చేయబోతున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రెడీమేడ్ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు జిల్లా అధికారులు రెడీ అవుతున్నారు. టెక్స్‌టైల్ పార్క్ కోసం వరంగల్‌లోని సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో మొత్తం 1,250 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. ఈ క్రమంలో 863 మంది నిర్వాసితులకు పార్క్ దగ్గర్లోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించనుంది. వాస్తవ తెలంగాణ :

2

# విద్యార్థులపై చీపురుతో దాడి


సంక్షేమంపై సీఎం సమీక్ష ఏది? : కల్వకుంట్ల కవిత



హైదరాబాద్:**వాస్తవ తెలంగాణ** :జగిత్యాల ఎస్టీ సంక్షేమ హాస్టల్‌లో పని చేస్తున్న కామటి శ్రీనివాస్ విద్యార్థులపై చీపురుతో దాడికి పాల్పడటం అత్యంత దారుణమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. నాలుగు నెలలుగా కామటి శ్రీనివాస్ మద్యం మత్తులో విధులకు హాజరవుతూ విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నా ఉపేక్షించారంటే విద్యాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత పట్టింపు లేనితనంతో ఉన్నారో అర్థమవుతుందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వంద మందికిపైగా గురుకు లాలు, హాస్టళ్ల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని గురు ?తచేశారు. విద్యాశాఖను తన వద్ద అట్టి పెట్టుకున్న సీఎం సమీక్షించకపోవడంతో అధికారులతో పాటు సిబ్బంది కూడా బాధ్యతారాహిత్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు.

## ఒక గజం భూమి కబ్జా నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమే: ఎమ్మెల్యే జిఎంఆర్

2



# బిజినెస్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగం

అమెరికాకు కేటీఆర్ పయనం

వారం రోజుల పాటు అక్కడే

పలువురు వ్యాపార వేత్తలతో సమావేశాలు

2

# లీజు పద్ధతిలోనే క్రషర్ నిర్వహణ

- మైన్స్ శాఖ నుంచి నోటీసు రాలేదు
- రూ.2.75 కోట్ల సీనరేజీ ఫీజు చెల్లింపు
- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబం కార్యకలాపాల్లో పాల్గొనడం లేదు
- ఎమ్మెల్యే ఆరోపణలకు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఖండన



హైదరాబాద్:**వాస్తవ తెలంగాణ** :రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ గ్రామంలో అక్రమ మైనింగ్, క్రషింగ్ కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలంటూ మైన్స్ అండ్ జియాలజీ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)ని కోరిన ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపణలను రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ ఖండించింది. ఈ మేరకు కంపెనీ డైరెక్టర్ డి నిరంజన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, డైరెక్టర్‌గా తాను ఉన్నామని వివరించారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఈ కంపెనీ కార్యకలాపాల్లో పాల్గొనడం లేదని స్పష్టం చేశారు. మైన్స్ అండ్ జియాలజీ శాఖ నుంచి తమ కంపెనీకి ఎలాంటి నోటీసులు తమ కార్యాలయానికిగానీ, ప్రతినిధులకుగానీ అందలేదని వివరించారు.కొత్వాల్‌గూ డలో స్వయంగా ఎలాంటి క్రషర్‌ను ఏర్పాటు చేయలేదనీ, నిర్వహించలేదని తెలిపారు. తిరుమల మెటల్ ఇండిస్టీ సంస్థతో 2024, నవంబర్ 12న ఒప్పందం ప్రకారం రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ క్రషర్‌ను లీజు పద్ధతిలో తీసుకుని క్రషింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. విద్యుత్ కనెక్షన్ తిరుమల మెటల్ ఇండిస్టీ యజమాని పి మల్లికార్జున కుమార్ పేరు మీద నాన్ డొమెస్టిక్ వినియోగం కోసం పొందారని వివరించారు. రాఘవ కన్‌స్ట్రక్షన్స్ నిర్వహించిన పనుల పరిమాణాన్ని అంచనా వేసి రూ.2.75 కోట్లు కట్ చేసి గతేడాది డిసెంబర్ ఎనిమిదిన మైన్స్ అండ్ జియాలజీ శాఖకు జమ చేశామని వివరించారు. రంగారెడ్డి జిల్లా మైన్స్ అండ్ జియాలజీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి నోటీసులు తమ కార్యాలయానికి రాలేదని తెలిపారు. పీసీబీకి మైన్స్ శాఖ లేఖలు రాసిందంటూ ఎమ్మెల్యే పేర్కొన్నారనీ, అక్కడ మైనింగ్, క్రషింగ్ కార్యకలాపాలతో రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. ఈ వాస్తవాలను పరిశీలిం చకుండా మైన్స్ అండ్ జియాలజీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ తీసుకున్న చర్యలు అనవసరమైనవని పేర్కొన్నారు. ఇలాంటి నిర్లక్ష్యపూరిత నోటీసులు తప్పుదారి పట్టించే సమాచారాన్ని సృష్టించి తమ ప్రతిష్టకు తిరుగులేని నష్టం కలిగించాయని తెలిపారు. సీనరేజీ చెల్లింపులను పరిగణనలోకి తీసుకు జారీ చేసిన నోటీసులను ఉపసంహరించుకోవాలని అధికారులను కోరారు.



# కేరళలో.. తెలంగాణం!

## ఎన్నికల ప్రచారానికి రేవంత్

స్టార్ క్యాంపెయినర్‌గా నియమించిన ఏఐసీసీ

రేపటి నుంచి రెండ్రోజుల పాటు అక్కడే

రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొనే చాన్స్

ప్రచారంపర్వంలో మంత్రులు దుద్దిళ్ల, పొంగులేటి

2

కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం జోరుగా సాగుతోంది. అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని వేడెక్కించడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రంగంలోకి దించింది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం రేవంత్ కేరళకు వెళ్లనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించిన రేవంత్ రెడ్డిని, ఇప్పుడు కేరళలో 'స్టార్ క్యాంపెయినర్'గా ఏఐసీసీ నియమించింది. ఆయన వాగ్ధాటి, మాస్ అప్పీల్ కేరళ ఓటర్లను, ముఖ్యంగా యువతను ఆకట్టుకుంటుందని హైకమాండ్ భావిస్తోంది. వాస్తవ తెలంగాణ :

# ఇందిరమ్మ.. రెడీమేడ్!

## భూకంపాలను తట్టుకునే టెక్నాలజీ

- ఓరుగల్లు వేదికగా ప్రయోగాత్మక నిర్మాణాలు
- టెక్స్‌టైల్ పార్క్ బాధితులకు సొంతిళ్లు
- భూములు కోల్పోయిన వారికి ప్రత్యేక కాలనీ
- ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని ప్రభుత్వం హామీ
- మెగా టెక్స్‌టైల్ ప్రారంభ సమయానికి బాధితులకు న్యాయం
- 863 ఇండ్లతో రాజీవ్‌గాంధీ టౌన్‌షిప్ నిర్మాణం
- ₹10.10 కోట్లతో మౌలిక వసతుల కల్పన
- అధికారులకు ఆదేశాలు జారీచేసిన సీఎం రేవంత్



**వాస్తవ తెలంగాణ :** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేస్తోంది. ఈ క్రమంలో తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెడీమేడ్ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఈ ఇళ్లు ఎవరికి ఇవ్వనున్నారనేదానిపై ఆసక్తి నెలకొంది. కాగా, వరంగల్‌లో ఏర్పాటు చేయబోతున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రెడీమేడ్ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు జిల్లా అధికారులు రెడీ అవుతున్నారు. టెక్స్‌టైల్ పార్క్ కోసం వరంగల్‌లోని సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో మొత్తం 1,250 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. ఈ క్రమంలో 863 మంది నిర్వాసితులకు పార్క్ దగ్గర్లోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించనుంది.

### అన్ని వసతులు ఉండేలా చర్యలు..

అదే విధంగా రెండేళ్లలో ఇంటికో ఉద్యోగం ఇస్తామని ప్రభుత్వం మాటిచ్చింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాకతీయ మెగాటెక్స్‌టైల్ పార్క్ ప్రారంభించే సమయానికి భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా అధికారులు.. రైతుల కోసం రాజీవ్‌గాంధీ టౌన్‌షిప్ పేరుతో కొత్త ఊరు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ₹10.10 కోట్లతో తొలి దశ మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారు. ఊరిలో మంచినీటి సౌకర్యం, అంతర్గత (ఇన్నర్) రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, విద్యుత్ కనెక్షన్ వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. వీటితో పాటు.. ప్రైమరీ స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు.. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ముందుకొచ్చారు. రాబోయే రోజుల్లో కొత్త గ్రామపంచాయతీగా అభివృద్ధి చేసే పనుల్లో నిమగ్నమయ్యారు. తక్కువ సమయంలో రెడీమేడ్ ఇండ్ల నిర్మాణం జరిగేలా అడుగులు వేస్తోంది. భూకంపాలను తట్టుకునే స్థాయిలో వీటి నిర్మాణం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

# కేరళలో.. తెలంగాణం!

## ఎన్నికల ప్రచారానికి రేవంత్



- స్టార్ క్యాంపెయినర్‌గా నియమించిన ఏఐసీసీ
- రేపటి నుంచి రెండ్రోజుల పాటు అక్కడే
- రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొనే చాన్స్
- ప్రచారంపర్వంలో మంత్రులు దుద్దిళ్ల, పొంగులేటి

**వాస్తవ తెలంగాణ :** వచ్చే నెలలో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అధికారాన్ని చేజిక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం కేరళలో ప్రచార పర్వాన్ని మరింత వేడెక్కించడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రంగంలోకి దించింది. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఆయన కేరళకు బయలుదేరి వెళ్లనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో కీలక పాత్ర పోషించిన రేవంత్ రెడ్డిని, ఇప్పుడు కేరళలో 'స్టార్ క్యాంపెయినర్'గా నియమించారు. ఆయన వాగ్ధాటి, మాస్ అప్పీల్ కేరళ ఓటర్లను, ముఖ్యంగా యువతను ఆకట్టుకుంటుందని ఏఐసీసీ భావిస్తోంది.

### రెండ్రోజులపాటు ప్రచారం..

రెండు రోజుల పాటు ఆయన అక్కడ విస్తృతంగా పర్యటించి, పలు బహిరంగ సభలు, రోడ్ షోలలో పాల్గొని పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు. కేవలం ముఖ్యమంత్రి మాత్రమే కాకుండా, తెలంగాణకు చెందిన పలువురు కీలక మంత్రులకు కూడా కేరళ ఎన్నికల బాధ్యతలను అధిష్టానం అప్పగించింది. ఎర్నాకులం, హోసూరు జిల్లాల ఇన్చార్జిగా నియమితులైన శ్రీధర్ బాబు ఏప్రిల్ 7 వరకు అక్కడే ఉండి ఎన్నికల వ్యూహాలను పర్యవేక్షించనున్నారు. మరో మంత్రి పొంగులేటి ఇప్పటికే కేరళకు చేరుకున్నారు. పతినంతిట్ట జిల్లాలోని ఆడూరు, అరుణ్మల నియోజకవర్గాల్లో ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈయన కూడా ఏప్రిల్ 7 వరకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు.

# బిజినెస్ కాన్ఫరెన్స్‌లో కీలక ప్రసంగం

## అమెరికాకు కేటీఆర్ పయనం

- వారం రోజుల పాటు అక్కడే
- పలువురు వ్యాపార వేత్తలతో సమావేశాలు



**వాస్తవ తెలంగాణ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొలంబియా ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ 2026లో పాల్గొనేందుకు వారం రోజుల పర్యటన కోసం మంగళవారం అమెరికా బయలుదేరారు. గ్లోబల్ వేదికపై ప్రసంగించడంతో పాటు, అక్కడ జరిగే వివిధ సమావేశాల్లో ఆయన పాల్గొననున్నారు. ముందుగా ఆయన కొలంబియా ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్ 2026లో కేటీఆర్ కీలక ప్రసంగం చేస్తారు. అమెరికా పర్యటనలో భాగంగా వివిధ రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులపై చర్చించే అవకాశం ఉంది. తెలంగాణ ఎన్నారైలతో సమావేశమై ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై చర్చించనున్నారు. అలాగే అక్కడే ఉన్నత విద్య అభ్యసిస్తున్న తన కుమారుడు హిమాన్షు తో కొన్ని రోజులు గడపనున్నారు.

# జిల్లా కలెక్టర్ కి ధార్మిక మరియు సామాజిక ప్రార్థన స్థలం కేటాయింపు గురించి వినతి




GOVERNMENT OF TELANGANA
MAHATMA JYOTHIBA PHULE PRAJA BHAVAN
PRAJAVANI RECEIPT

| | | | |
|---|---|---|---|
| Grievance ID: | GREED31032600001 | Grievance Date: | 31-MAR-2026 |
| Citizen Name: | | Mobile No.: | |

Your Grievance has been forwarded to the Revenue (Endowments) Department - Commissioner of Endowments for resolution. Kindly note the Grievance ID for further reference.

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లి లోని మేము ట్రిబుల్ టీ అర్ వి సోషల్ వెల్ఫేర్ ఫౌండేషన్, రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్‌లో నివసిస్తున్న 6240 కుటుంబాల సభ్యులు, మీ దృష్టికి ఒక ముఖ్యమైన సమస్యను తీసుకురావాలని కోరుకుంటున్నాము. మా ప్రాంతంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ, బంజారా మరియు ఇతర సమాజాల వారు కలిసి సఖ్యతతో నివసిస్తున్నారు. అయితే, మా ప్రాంతంలో దేవాలయం, మసీదు, చర్చి, సేవాలాల్ మహారాజ్ దేవాలయం వంటి ఎలాంటి ధార్మిక స్థలం లేదా సామాజిక ప్రార్థన స్థలం లేదు. దీని వలన మేము ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. గత ఒక సంవత్సరంగా మేము అన్ని కార్యక్రమాలను ఓపెన్ గ్రౌండ్ లేదా సాధారణ ప్రదేశాలలో నిర్వహిస్తున్నాము, ఇది సరైనది కాదు మరియు తగిన సౌకర్యాలు కూడా లేవు. కాబట్టి, మా ప్రాంత ప్రజల కోసం ఓపెన్ స్థలం, ఖాళీ భూమి లేదా అందుబాటులో ఉన్న ఇతర ప్రదేశం (పార్కింగ్ స్థలం కాకుండా ఉంటే మంచిది) కేటాయించి, అందరికీ ఉపయోగపడే విధంగా ఒక సాధారణ ధార్మిక మరియు సామాజిక స్థలాన్ని ఏర్పాటు చేయడానికి మీ సహాయం కోరుతున్నాము.మా సమస్యను గమనించి తగినా పరిసరాలలో స్థలం కేటాయించగలరని మనవి.



2BHK RRR TRV
2BHK RAMPALLY RAMA RAJYAM TRUST RIGHT VISION
SOCIAL WELFARE FOUNDATION

# ఒక గజం భూమి కబ్జా నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్దమే: ఎమ్మెల్యే జిఎంఆర్

- కాటా బట్టేబాజ్ మాటలు బంద్ చేయు...
- హరీష్ రావు కోసం మాట్లాడే ముందు నీ స్థాయి తెలుసుకో..
- ఐదు మున్సిపాలిటీలో చెంప చెళ్లుమనిపించిన సిగ్గు రాలేదా..
- పదవులు, టిక్కెట్లు అమ్ముకునే నీచ చరిత్ర నీది..
- ప్రజల కోసమే సేవ చేసే తత్వం నాది...
- మంత్రి దామోదర కూతురు పెళ్లి పేరుతో చేసినా వసూళ్ల సంగతి చెప్పమంటావా..
- జిల్లా మంత్రి ఒత్తిడితోనే మా మీద అక్రమ మైనింగ్ కేసు..
- సొంత కుటుంబ సభ్యులకే న్యాయం చేయని నువ్వా మా మీద మాట్లాడేది..
- కాటా ఆరోపించిన భూముల కబ్జా వట్టి మాటలే..
- అనవసర ఆరోపణలు చేస్తే గట్టి గుణపాఠం చెప్తాం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఫైర్





**పటాన్చెరు.** తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు పై, మూడు సార్లు ప్రజల మద్దతు తో గెలిచిన నా మీద మాట్లాడే స్థాయి కాటా శ్రీనివాస్ గౌడ్ కు లేదని.. ఇప్పటికైనా బట్టేబాజ్ మాటలు బంద్ చేసి స్థాయి తెలుసుకొని మాట్లాడాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు.పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు పైన. తన పైన వ్యక్తిగతంగ చేసిన ఆరోపణలు ఖండిస్తూ మంగళవారం పటాన్ చెరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు పటాన్చెరు నుండి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన చిత్తుగా ఓడిన కాట శ్రీనివాస్ గౌడ్ ఈ రోజు మాజీ మంత్రి హరీష్ రావు పై..మూడు సార్లు ప్రజల మద్దతుతో గెలిచిన నాపై ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీని ఓడించి..ప్రజలు చెంపదెబ్బ కొట్టినట్టు గుణపాఠం చెప్పిన కాటా తీరులో మార్పు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు కార్యకర్తలకు బీ ఫామ్ లు అమ్ముకోవడం..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి గ్రామానికి, మండలానికి, మున్సిపాలిటీలకు, డివిజన్లకు ఏజెంట్లను పెట్టుకొని బిల్డర్లు, పారిశ్రామికవేత్తల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడడం నిజం కదా అని ప్రశ్నించారు. పటాన్ చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని 40 లక్షలకు అమ్ముకున్నా విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఆరోపిస్తున్న విషయాన్ని గమనించాలన్నారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు పెళ్లికి బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు . జిల్లా మంత్రి దామోదర ఒత్తిడితోనే అధికారులను పావులుగా వాడుకొని తన సోదరుడిని అక్రమ మైనింగ్ కేసులో ఇరికించారని ఆరోపించారు.

**కోర్ట్ ఆదేశించిన రీ సర్వే చేయట్లేదు..**

2010లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని లక్డారంలో సర్వేనెంబర్ 738 లో 15 ఎకరాల భూమిని క్రషర్ కోసం కేటాయించారన్నారు. అప్పటికే ఆ భూముల్లో ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ ఆ భూముల్లో జాతీయ రహదారికి సంబంధించి కంకరణ మైనింగ్ నిర్వహించారని అదే స్థలాన్ని తమ సంతోష్ శాండ్ కంపెనీకి మైనింగ్ కి కేటాయించగా మేము అక్కడ క్రషర్ వ్యాపారం నిర్వహించామన్నారు. అయితే అప్పటికే ప్రోగ్రెస్ కంపెనీ మైనింగ్ నిర్వహించిన వాటా తేల్చకుండానే తమ పై మంత్రి దామోదర కక్ష కట్టి రాత్రికి రాత్రే 11 తప్పుడు కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 38 కోట్ల అక్రమ మైనింగ్ జరిగిందని ఆరోపిస్తూ పదిరెట్లు పెనాల్టీ వేసి 380 కోట్ల రాయల్టీ చెల్లించాలని అధికారులు ఆదేశించారని తెలిపారు. అయితే చివరకు 58 కోట్లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ వ్యవహారంలో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించగా రీ సర్వే నిర్వహించి ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ కంపెనీ చేసిన మైనింగ్ లెక్క తేల్చాలని కోర్టు ఆదేశించిన అధికారుల పై ఒత్తిడి తెచ్చి సర్వే నిర్వహించకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

**భూకబ్జా ఆరోపణలు వట్టివే..**

పోచారం సర్వేనెంబర్ 62లో తమ కుటుంబ సభ్యులు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని భూమిని కబ్జా చేసి విక్రయించారన్న ఆరోపణలు అవాస్తవమన్నారు. 1974 లో స్వాతంత్ర సమరయోధుల కోటా కింద సర్వే నంబర్ 62 లో వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. ఆ తర్వాత 1997 లో ఆ భూమిని ప్రేమ్ లాల్ అనే వ్యక్తికి అమ్మగా ఆ తర్వాత ఆ భూములను మరికొందరు కొని ప్లాట్లు చేసి ఇండ్లు నిర్మించి విక్రయించారని తెలిపారు. ఈ విషయంలో కాట నిజ నిజాలు నిర్ధారించకుండా ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. పార్టీలోని ఆనంద్ నగర్ లేఔట్ లో ప్రైవేట్ వ్యక్తులు సంబంధించిన భూముల్లో తమ ప్రమేయం లేకున్న తమపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అన్నారంలో 117 మంది రైతుల దగ్గర నుంచి 12 లక్షల రూపాయలు వసూలు చేశారన్న ఆరోపణలను ఖండించారు. ఆ భూములు 81 మందికి సర్టిఫికెట్లు అందించామన్నారు. 2001 నుంచి రాజకీయాల్లో ఉన్న తాను తన సొంత భూములను నమ్ముకుని ప్రజాసేవ చేస్తున్నానని వెల్లడించారు. ఒక గజం స్థలం నేను కబ్జా చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని స్పష్టం చేశారు.

**కుటుంబానికి న్యాయం చేయని నువ్వా మాట్లాడేది..**

సొంత కుటుంబ సభ్యులను మోసం చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్ మా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. సొంత తల్లికి తిండి పెట్టకుండా, తోడబుట్టిన తోబుట్టువులను, అన్నా వదినలను మోసం చేస్తే పోలీస్ స్టేషన్ కు వెళ్లి పంచాయతీ పెట్టుకునే ఈ దుర్మార్గుడు ప్రజలకు సేవ చేస్తానని డైలాగులు కొట్టడం హాస్యాస్పదమన్నారు. సొంత కుటుంబ సభ్యులకు న్యాయం చేయని నువ్వు పటాన్ చెరు ప్రజలకు ఏం ఒరగబెడుతావని ప్రశ్నించారు.

అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకొని ప్రభుత్వం దగ్గర నిధులు తెచ్చి పటాన్ చెరు ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాలని హితవు పలికారు. మరొకసారి అవాకులు చేవాకులు మాట్లాడుతూ అవాస్తవాలను ప్రచారం చేస్తే గట్టి బుద్ధి చెప్తామని హెచ్చరించారు.

# లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు......** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి



రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. మంగళవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు జవీ=ఖీ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. నిజాంపేట్, రాజీవ్ గృహ కల్ప వాసులు విజయ ఏనుగుల కి రూ.19,000/- బాచుపల్లి వాసులు, వాసుదేవ రెడ్డి పోలీస్ గారికి రూ. 60,000/- , రాజేశ్వర్ రెడ్డి అడ్డు కి రూ. 60,000/- , పోచారం కీర్తి కి రూ. 44,500/- సూరారం వాసులు యలం వినోదా కి రూ. 60,000/-. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్, నర్సింహా గౌడ్, కొలన్ జీవం రెడ్డి, సీత రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్ రెడ్డి, లక్ష్మణ్, పోచారం ప్రభాకర్ రెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాప్రా రాధిక దమ్మాయిగూడ ప్రధాన రహదారి ,ఫుట్ పాత్ ఎంక్రోచ్ మెంట్లను తొలగిస్తున్న మున్సిపల్ అధికారులు, భారీగా మోహరించిన పోలీసులు...




**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా సర్కిల్ పరిధిలోని ఏ.ఎస్.రావు నగర్, కాప్రా డివిజన్ ల పరిధిలోని రాధిక దమ్మాయిగూడ ప్రధాన రహదారికి ఆనుకుని అక్రమంగా ఆక్రమించిన ఫుట్ పాత్ ఎంక్రోచ్ మెంట్లను కాప్రా మున్సిపల్ అధికారులు జేసీబీ సహాయంతో



తొలగిస్తున్నారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆదేశాల మేరకు టీపీఎస్ తుల్జాసింగ్ ఆధ్వర్య ంలో ఆక్రమణలు తొలగిస్తున్నారు. ఫుట్ పాత్ లు ఆక్రమించి సిమెంట్ దిమ్మె లు, సైన్ బోర్డులు, ఇనుప చువ్వలు, గ్రిల్స్ పెట్టి నిత్యం పాదచారులకు, వాహన దారులకు ఇబ్బందులు కలిగిస్తుండటంతో మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసుల సహాయంతో ఫుట్ పాత్ ఎంక్రోచ్ మెంట్లను తొలగిస్తున్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి

**ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలి**
**గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, సాయిల్ హెల్త్ కార్డ్, వ్యవసాయ తదితర ప్రభుత్వ పథకాల గురించి, ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారుల జాభితా చదివి వినిపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో జరిగే సభకు అగ్రికల్చర్, ఎడ్యుకేషన్, హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖ అధికారులు, తహశీల్దార్, ఎంపి డి ఓ లు తప్పనిసరిగా గ్రామ సభలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. గ్రామ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలగకుండా టెంట్లు, కుర్చీలు, తాగునీరు ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే వారి కోసం గ్రామ సభలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులను స్వీకరించాలని మంగళ వారం ఒక ప్రకటన తెలిపారు.

# ప్రమాదవశాత్తు అగ్నికి అహుతైన "క్రియేటివ్ ఈవెంట్స్" కార్యాలయ గోదామును సందర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ....





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** 125 - గాజుల రామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో ఇటీవల విద్యుత్ షాక్ తో అగ్నికి ఆహుతైన "క్రియేటివ్ ఈవెంట్స్" గోదాము ఘటన స్థలిని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సందర్శించి బాధితుడు, ఈవెంట్స్ నిర్వాహకుడు వన్నాల రాకేష్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అగ్నికి ఆహుతైన గోదాములోని ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితుడిని ఆదుకుంటామన్నారు. బాధితుడిని పరామర్శించిన వారిలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చంద్రశేఖర్ గౌడ్, ఉపేందర్, ఆంజనేయులు, బోయిని మహేష్, సుంకరి శివ, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సంగమేష్, హమీద్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, జునైద్, శివా నాయక్, గౌస్ తదితరులు పాల్గొన్నారు..

---

# షోకాజ్ నోటీసు ను సెటిల్మెంట్ గా మార్చినా కాప్రా మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్...

**అనుమతుల లేని నిర్మాణం పూర్తి కావాలంటే.. షోకాజ్ నోటీసు ఇవ్వాలి..**
**పై విషయం ఎంతవరకు పైస్థాయి అధికారులకు తెలుసా అనేది ప్రశ్న.**
**ఒక చిన్నా పెంట్ హౌస్ వేస్తే సీజ్ చేసినా అధికారులు.శెట్టర్ల పై, ఎక్స్ట్రా ఫ్లోర్,మౌనం ఎందుకు**

**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మున్సిపాలిటీ పరిధిలోని అనుమతులు లేని,అనుమతులకు విరుద్ధంగా ఉన్నా పలు నిర్మాణాల పై ఎన్నిరకలైన ఫిర్యాదులు వచ్చినా చైన్మెన్లు బే షరతుగా వాటిని దగ్గరుండి మరి పూర్తి చేయిస్తున్నారు. వాసవి శివా నాగర్ డిమార్ట్ రోడ్డు లో వ్యాపార సముదాయా నిర్మాణాలు, మరియు కాప్రా ఓల్డ్ విలేజ్ లోని పాత నివాస గృహానికి ముందు స్థలాన్ని వ్యాపార సముదాయా నిర్మాణాలు గా చేపట్టి షేటర్లుగా నిర్మాణం చేపట్టారు.ఇక్కడా పెద్దా విచిత్రమే ఉంది. ఆయా నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినా వెంటనే ఒక షోకాజ్ నోటీసు ఇస్తారు. చైన్మెన్ల అసిటెస్టెంట్ లు వచ్చి పని ఆపు చేస్తారు. ఇప్పుడే అక్రమ నిర్మాణ దారుడు మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ లోని చైన్మెన్లను కలుస్తారు. అక్కడ సాక్షాత్తూ... మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ సమక్షం లో నే ఆఫీస్ ఆవరణ లో సెటిల్ మెంట్ పూర్తి అవుతుంది. తరువాత నిర్మాణ దారుడు కి చెన్మెన్లు పనిని రాత్రి వేళ లోనైనా తొందరగా పూర్తి చేసుకోమని సలహా ఇస్తారు. ఈతతంగం అంతా చైన్మెన్ల , వారి అసిస్టెంట్ల మధ్య మాత్రమే ఉంటుంది. కంప్లైంట్ దారులకు మాత్రం..మేము బిజి ఉన్నామని, వేరే చోటా సైట్ లో ఉన్నామని , సరిపడా ఎంప్లై లేరు అని సాకులు చెపుతూ... పూర్తిగా అక్రమ నిర్మాణ (అనుమతిలేని) దారులకు ధైర్యంగా పనినీ పూర్తీ చేయడానికి సహకరిస్తారు.ప్రజలకి, పేపర్ ప్రకటన కి మాత్రం కొంత మంది, మధ్య తరగతి, ముడుపులు ఇచ్చుకోలేని ఇండ్లను సీజ్ చేస్తూ.. వారి పని తనాన్నీ చూపించుకొంటారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ లొ మాత్రం ఎక్కడా లేని అన్యాయం రాజ్యమేలుతుంది. పై విషయాలు పై స్థాయి అధికారులకు ఎంతవరకు చేరుతున్నాయి అనేది ప్రశ్నార్ధకం. డి సి శ్రీహరి, ఏసిపి కృష్ణమూర్తి లు పై విషయాలు తెలుసుకుని పూర్తి స్థాయిలో విచారణ చేసి చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని కాప్ర ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు పారదర్శమైన పాలనా అధికార విధులు అందించాలని, ప్రజలకు చట్టాలపైనా విశ్వాసం కలిగించేలా పైస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




---

# బాధితులకు భరోసా ఇచ్చిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )మెదక్: జంగారాయి గ్రామంలో వృద్ధ దంపతులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, పరామర్శించారు. ఇటీవల జిల్లాలో సంచలనం సృష్టించిన దోపిడీ కేసును పోలీసులు కేవలం 48 గంటల్లోనే ఛేదించారు. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుడిని వేగంగా గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి బంగారాన్ని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. బాధితులు సావిత్రి, అంజయ్యలను ఎస్పీ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ఘటనతో కలిగిన భయాందోళనలను తొలగిస్తూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిందితుడికి చట్టపరంగా కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా, కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పోలీసుల పనితీరుపై జంగరాయి గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపించారు. జిల్లా ఎస్పీని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు అందించిన సమాచారంతోనే నిందితుడిని త్వరగా గుర్తించి పట్టుకోవడం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్లూస్ అందించిన గ్రామస్థులను ఎస్పీ శాలువాలతో సన్మానించారు. ప్రజలు--పోలీసులు సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ప్రజల సహకారం లేకుండా నేరాల నియంత్రణ సాధ్యం కాదని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని ఎస్పీ సూచించారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామంలో భద్రతా చర్యలను బలోపేతం చేయాలని చెప్పారు. అనుమానితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సిఐ లు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎసై నారాయణ, సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.

---

# నాగారం డివిజన్‌లో వైభవంగా బంగారు మైసమ్మ అమ్మవారి దశమ వార్షికోత్సవం లో ప్రజా ప్రతినిధులు





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్‌లోని శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి దశమ వార్షికోత్సవ మహోత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా కొనసాగుతున్నాయి. సంప్రదాయ అలంకరణలతో అలరారుతున్న ఆలయం భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తోంది.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి , ఆంజనేయులు గౌడ్, చిన్నం రాజు ప్రభాకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు , నాగారం ప్రజా ప్రతినిధులు, పెద్దలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన నాగారం ప్రజా ప్రతినిధులను ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ వేడుకల్లో చిన్నం రాజు ప్రభాకర్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు గూడూరు ఆంజనేయులు గౌడ్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్,పంగ హరి బాబుల తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఎ. మల్లేష్, కె. లింగం, ఎ. ఉషయ్య, ఎ. ఆంజనేయులు, పంగ శ్రీహరి, పరమేష్, ఎ. బాబు, కె. రవి, ఎ. వామన్ రావు, నిమ్మల కృష్ణ, బాబు రావు, అశోక్, లింగం, కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు.ఈ సందర్భంగా కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ, బంగారు మైసమ్మ అమ్మవారి కటాక్షంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక మహోత్సవాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు భక్తి భావంతో నిర్వహించబడుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటూ భక్తి పరవశంలో మునిగిపోతున్నారు. ఈ ఉత్సవాలతో నాగారం డివిజన్ అంతటా ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరుస్తోంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రముఖులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారు.

# ఎన్ఎస్ఎస్ ద్వారానే సామాజిక చైతన్యం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ఎన్ఎస్ఎస్ విభాగాలు రెండు మూడు మరియు నాలుగుల ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన కలపగు మల్కాపూర్ అంగడిపేట లలో ఏడు రోజులపాటు జరిగిన శీతాకాల శిబిరాల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ చల్లమల్ల వెంకటేశ్వర్లు విచ్చేయడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. శీతాకాల ముగింపు సమావేశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ చలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశాభివృద్ధి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పైననే ఆధారపడి ఉందని, సామాజిక చైతన్యము ప్రజలలో తీసుకుని రావలసిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లదేనని తెలిపినారు. యువత తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని, లక్ష్యాన్ని నిర్ణయించుకొని దానిని సాధించుకొనుటకు నిరంతరంగా కృషి చేయాలని తెలిపినారు. గుడి మరియు బడి మన జీవితములో ఒక భాగమని, విద్యతో పాటు సామాజిక సేవ చేయడానికి ఎన్ఎస్ఎస్ అవకాశము కల్పిస్తుందని ,వ్యక్తి సమాజానికి ఏ విధంగా ఉపయోగపడాలనేది ఎన్ఎస్ఎస్ నేర్పుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కాకతీయ విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రభుత్వ పాలనా శాస్త్ర హెచ్.ఓ.డి. ప్రొఫెసర్ పింగళి నరసింహారావు మాట్లాడుతూ భారతదేశంలో 60 శాతం యువత ఉందని,యువత నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉపాధి అవకాశాలు వాటంత అవే వస్తాయని, అణగారిన వర్గాల అభివృద్ధికి కృషిచేసిన జ్యోతిబాపూలే వంటి వారిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు జరగాలని, ఉస్మానియా విశ్వవిద్యాలయము 35,400 మంది వాలంటీర్లతో భారతదేశంలోనే ఐదవ స్థానంలో ఉందని, ఈ ప్రత్యేక శిబిరాల ద్వారా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నేర్చుకున్న విషయాలను సమాజంలోని ప్రజలకు తెలియజేయాలని మూఢనమ్మకాలుసాంఘిక దురాచారాలు, ప్రభుత్వ పథకాల వంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ఎన్ఎస్ఎస్ వాలంటీర్లదేనని తెలిపినారు. చదువుతోపాటు సామాజిక సేవ చేసే అవకాశం కేవలం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకి లభిస్తుందని, అందరికంటే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజిక చైతన్యములో ప్రధాన పాత్ర వహిస్తారని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి కళాశాల అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛమైన మంచినీరు..!

---రూ.11 లక్షలతో ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు

---ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్** ఉప్పల్ నియోజకవర్గం గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో స్వచ్ఛమైన మంచినీరు సరఫరాకు వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసినట్టుగా ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ లోని చిరు వ్యాపారులకు, వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో ఏర్పాటు చేసిన ప్యూరీఫైడ్ వాటర్ ఫిల్టర్ ను రజిత పరమేశ్వర్ రెడ్డి చిరు వ్యాపారులతో కలిసి ప్రారంభించారు.సీఎం రేవంత్ రెడ్డి నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ మార్కెట్ కు వచ్చిన సమయంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఇక్కడి చిరు వ్యాపారులు కోరారని రజిత పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ఈమేరకు రూ.11 లక్షల నిధులతో దీనిని ఏర్పాటు చేశామన్నారు. ఇదే కాకుండా దీని నిర్వహణను సైతం పొదుపు సంఘాల మహిళలకు అప్పగించామన్నారు. కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి, నోముల సురేష్ మేశెట్టి రాఘవేంద్ర గుప్తా,బుసం రఘునాథ్ రెడ్డి,సేటు,పూజారి,హనుమంతు,తుమ్మల రాజేందర్ రెడ్డి, ఎం శ్రీనివాస్,రాజు,పి హనుమంత్ రెడ్డి, సీఎహ్ దేవేందర్, ఎస్ బాలరాజు, ఎస్ శ్రీనివాస్, ఎస్ తరుణ్, ఎస్ మహేష్,అశ్విన్ రెడ్డి, భద్రప్ప, వెంకటేష్, ప్రసాద్,శ్రీనివాస్,మహేష్, వేణు గోపాల్ రెడ్డి, శేఖర్, మల్లేష్,మోహన్ నాయక్,జనగామ జయ లక్ష్మి ,, గుండెల్లి అనిత,, అడ్ల సుశీల, కొండమడుగు రేణుక ,సువర్ణ ,పీరాంబి, సిద్దమ్మ,లత, బోడ బాలమ్మ, లక్ష్మి భాయ్, రేణుక, రాధా, పూల లక్ష్మి, వీర మని,మహేహశ్వరి, హేమలత , కవిత ,తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు మూడు లక్షల యాభై వేల రూపాయల(3,50,000) సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్





**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రఫియా బేగం, కోటిరెడ్డి, గుడిపల్లి శిరీష, సుబ్బారావు, లలిత, గుత్తి నాగభూషణం గతంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి మంగళవారం తన నివాసం వద్ద మూడు లక్షల యాభై వేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు.. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు మరియు శోభాయాత్రలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ కి అందజేసి ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ ఏనుగు శ్రీనివాసరెడ్డి, మోటె శ్రీనివాస్ యాదవ్, గుమస్తా మధుసూదన్, సుజాత, సుధాకర్, మరియు జహంగీర్, రఘు గౌడ్, బురాన్, బాల్ రెడ్డి మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# ఘట్కేసర్ సర్కిల్ లో చెత్తను తొలగించడం లో శ్రద్ధా వహించాలి. ఆకస్మికంగా తనిఖీ చేసినా ఎం ఎం సి కమీషనర్ వినయ్ కృష్ణ రెడ్డి. ---పాల్గొన్నా డి సి వాణి రెడ్డి



**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ మంగళవారం 31/03/2026. ఎంఎంసీ కమిషనర్ టి. వినయ్ కృష్ణ రెడ్డి (ఐఏఎస్) ఘట్కేసర్ సర్కిల్-6 పరిధిలోని నాగారం డివిజన్, ఎస్వి నగర్ కాలనీ రోడ్ నెం.2లో అకస్మాత్తుగా పర్యటించి ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మరియు వాహన డ్రైవర్తో మాట్లాడి, గృహాల నుండి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్న విధానాన్ని సమీక్షించారు. అలాగే, నిర్మాణ ల కూల్చివేత వ్యర్థాలు ప్రతిరోజూ తప్పనిసరిగా వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదుపరి, ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లపై సమీక్ష నిర్వహించి, 100% ఆదాయ వసూళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో, టాప్ 100 డిఫాల్టర్లలో ఒకటైన హోలీ మేరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీని సందర్శించి, రూ. 19.22 లక్షల పెండింగ్ ప్రాపర్టీ ట్యాక్స్ను తక్షణమే చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వాణి ,ఎస్ డబ్ల్యూ ఎం డి ఈ ఈశ్రీనివాస్ , ఏ ఈ ఈ చంద్రశేఖర్, ఏఎంసీ నాగేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( అంజనేయులు )మెదక్: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మెదక్ జిల్లా చేగుంట పోలీస్ స్టేషన్లో »»Arrive Aliveµµ కార్యక్రమం లో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు అధికంగా గురవుతున్నారని, హెల్మెట్ ధరించకపోవడం వల్ల మరణాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. రైడర్తో పాటు పిలియన్ కూడా ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు కేవలం గణాంకాలు కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం బాధ, కన్నీరు దాగి ఉంటుందని అన్నారు. నిర్లక్ష్యం, అసావధానం కారణంగా ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియమాలను కఠినంగా అమలు చేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం నేరమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అలాగే అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని తెలిపారు. చివరగా, ప్రమాదాలు విధి కాదని---మన నిర్లక్ష్య ఫలితమేనని స్పష్టం చేస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి తమ కుటుంబాలను రక్షించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పీ నరేందర్ గౌడ్, సిఐలు వెంకట రాజా గౌడ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# అనునిత్యం ప్రజా శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నాం : బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794